www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 8 నవంబర్ 2025



నేడు రామచంద్రపురంలో ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ఉపాధి భవన్లో జాబ్ మేళా జరుగుతుందని నేడు శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో టివి సెటప్‌బాక్స్, ఎలక్ట్రికల్‌కార్స్, బ్యాటరీస్, ఇయర్ బర్డ్స్, ఐఫోన్ మ్యాను ఫ్యాక్చరింగ్, సోలార్ తదితర పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. రేడియంట్ అప్లైయన్స్ ఎలక్ట్రానిక్స్ ప్రయివేటు లిమిటెడ్, ప్రీమియర్ ఎనర్జీస్, రినేవ్‌సిస్ ఇండియన్, భగవతి ప్రొడక్ట్స్ లిమిటెడ్ మైక్రోమ్యాక్స్, ఫోక్సో ఖాన్, ఎగ్జిమో ఎనర్జీ, సఫ్రాన్ ఎలక్ట్రానిక్స్ అండ్ పవర్ ఇండియా తదితర కంపెనీలోపనిచేయుటకు 10, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బీటెక్ చదివిన 18 నుంచి 27 సంవత్సరాలు ఉన్న మహిళ, పురుష అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్లలో 8143852 543,8179329396లో సంప్రదించాలని తెలిపారు.

వరికి దోమపోటు

- సన్నరకం వరి పంటపై ప్రభావం
- ఆందోళనలో రైతులు
- జాగ్రత్తలు పాటిస్తే ముప్పు తప్పే అవకాశం ఉంటుందని సూచిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

ప్రజాశక్తి - రాజోలు:

పంట చేతికోస్తుందన్న సంబురపడుతున్న దశలో వర్షాలు కురవడంతో పంట దిగుబడికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పంట పండిస్తే, కనీసం పెట్టుబడి కూడా వస్తుందో.. రాదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి ఎక్కడికక్కడ ఎండిపోయి, సగానికి సగం గింజలు తాలుగా మారాయి. కనీసం పశువులు మేయడానికి కూడా పనికి రాకుండా పోతుందని రైతులు దిగులు చెందుతున్నారు. జిల్లా లో 1.69 లక్షల ఎకరాలలో వరిసాగు జరిగింది. అధిక వర్షాలు, తుపానుల ప్రభావంతో సాగు మొదటి నుంచి రైతులు ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు అధిక వర్షాలు, వరుస తుపానులు, మరోవైపు దోమపోటుతో అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లింది. పంట చేతికోస్తుందన్న సంబురపడుతున్న దశలో వర్షాలు కురవడంతో పంట దిగుబడి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పంట పండిస్తే, కనీసం పెట్టుబడి కూడా వస్తుందో..రాదోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల పంటను కాపాడుకోడానికి వేలకు వేలు ఖర్చు చేసి, నాలుగైదుసార్లు పెస్టిసైడ్ పిచికారీ చేసినా ఫలితం కనిపించడం లేదని వాపోతున్నారు. వరి ఎక్కడి కక్కడ ఎండిపోయి, సగానికి సగం గింజలు తాలుగా మారాయి. కనీసం పశువులు మేయడానికి కూడా వరి పనికి రాకుండా పోతుందని రైతులు దిగులు చెందుతున్నారు.

వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన..!

రైతులు ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చి వరి సన్న రకాలైన పంటలు ప్రస్తుతం చివరి దశకు వచ్చింది. పంట పురుగులతో వరి దోమపోటుకు గురవడంతో రైతులు నష్టపోతుండగా మరోవైపు అకాల వర్షాలు కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పురుగుల బెడద, వివిధ పురుగులు ఆశించి పంటను దెబ్బ తీస్తున్నాయి. మరోవైపు అకాల వర్షాలకు పొలాలు నేలకొరిగి పంటకు నష్టం వాటిల్లడంతో సమస్య ఎదురవుతున్నాయి. ఇది దిగుబడి తగ్గించడమే కాకుండా రైతులకు ఆర్థిక పరిస్థితి దెబ్బతీస్తుంది. వాతావరణ మార్పులతోనే వరికి దోమపోటు వస్తుందని కొందరు రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ మొదట్లో ఆశించిన మేర వర్షాలు రాలేదు. ఆ తర్వాత కురిసిన వర్షాలతో రైతులు వరి నాట్లు వేశారు. వరి నాట్లు వేసినప్పటినుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటారు. ఏ మడిలో చూసిన గుంపులు గుంపులుగా తెల్లబడి వరి కనిపిస్తుంది. పంటకు దోమపోటుతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పది రోజులుగా ఎరువుల షాపు వద్దకు వెళ్లి వివిధ రకాల దోమపోటు మందులు కొనుగోలు చేసి వరిపై రోజు తప్పించి రోజు స్ప్రే చేసినా కూడా ఫలితం లేకుండా పోతుందని, దోమకాటు మందులకే ఒక ఎకరానికి రూ.5వేల నుంచి రూ.10వేల పెట్టుబడి భారం అధికంగా అవుతుందని రైతులు దిగులు చెందుతున్నారు. వాతావరణ మార్పులతో వరి పంటపై దోమపోటు అధిక ఉందని రైతులు అంటున్నారు. రైతులు ఆందోళన చెందుతున్నా వ్యవసాయ అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో పర్యటించి కనీసం అవాహన కల్పించడం లేదని రైతులు వాపోతున్నారు.



దోమపోటుకు గురైన వరిచేను

సుడి దోమతో కలిగే నష్టం ..?

సుడి దోమలు రెండు రకాలు. ఒకటి పెద్ద రెక్కల దోమ. రెండోది చిన్న రెక్కల దోమ. వరిని చిన్నరెక్కల దోమ ఆశించి నష్టం కలుగజేస్తుంది. గోధుమ రంగులో ఉండే సుడి దోమలు గుంపులు గుంపులుగా నీటి పైభాగంలో దుబ్బులపై ఉంటాయి. ఇవి దుబ్బుల నుంచి రసాన్ని పీల్చడంతో ఆకులతో పాటు మొక్కలు పసుపు రంగులోకి మారి క్రమేణా సుడులు, సుడులుగా ఎండిపోతాయి. దోమలు రసం పీల్చేటప్పుడు విషపూరిత లాలాజలాన్ని మొక్క పోషక కణజాలంలోకి ప్రవేశా ఎడతాయి. దీంతో పోషక కణజాలాన్ని మూసేస్తాయి. మొక్క నుంచి రసం పీల్చడంతో కొంత ధాన్యం గింజలు పొల్లు, తాలుగా మారుతాయి. పొట్ట సమయంలో రసం పీల్చి 100 శాతం నష్టం కలిగిస్తాయి. పంట లేత దశలో దోమ ఆశించినా దీని ఉధతి పంట 40 రోజుల నుంచి ఎక్కువవు తుంది. పంట దశ, దోమల సంఖ్యను బట్టి నష్టంలో వ్యత్యాసం ఉంటుంది.

సస్యరక్షణ చర్యలు చేపట్టకపోవడంతోనే

అంబేద్కర్ కోనసీమ జిల్లా దోమపోటు ప్రమాదాన్ని రైతులు సకాలంలో గుర్తించకపోవడం, సస్యరక్షణ చర్యలు పాటించకపోవడం వల్ల పంటలకు నష్టం కలుగుతుంది. ముఖ్యంగా సన్న రకాన్ని సాగుచేసే రైతులు సస్యరక్షణ పాటిస్తే దోమపోటు నుంచి గట్టెక్కే పరిస్థితి ఉంటుందని వెల్లడిస్తున్నారు. పంట ఎదుగుదలకు అధికంగా రసాయనిక ఎరువులు వేయడం ఒక కారణమైతే, పంటను పాయలుగా విడదీయకపోవడం దోమపోటుకు మరో కారణం. ఏపుగా పెరిగిన పంటకు గాలి, వెలుతురు సోకితే దోమపోటు ఆశించే ఆస్కారం తక్కువగా ఉంటుంది.

-బోసుబాబు, జిల్లా వ్యవసాయాధికారి

ఏరియా ఆసుపత్రిలో ఆర్‌డిఒ తనిఖీలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో గల ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం రామచంద్రపురం ఆర్‌డిఒ డి.అఖిల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రిలో పలు విభాగాలలో ఆమె పరిశీలించారు. ఆసుపత్రి లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వ, రోగుల సమస్యలు ఆసుపత్రి శుభ్రత వంటి అంశా లను పరిశీలించి లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఏరియా ఆసుపత్రిలో సమస్యలను రోగులు ఆర్‌డిఒకు వివరించారు. దీనిపై ఆమె సూపరిండెంట్ ప్రవీణ్‌తో మాట్లాడుతూ వైద్యసేవల ప్రమాణాలు మెరుగుపరచాలని, సిబ్బంది పనితీరు మెరుగు పడాల్సి ఉందన్నారు అత్యవసర వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఏరియా హాస్పిటల్లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు హాస్పిటల్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలాన్ని సందర్శించారు. రక్త నిధి, హెచ్‌ఐవి బ్లాక్‌ను తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డిసిహెచ్‌ఎస్ కార్తీక్, అభివృద్ధి చైర్మన్ గొల్లపల్లి కృష్ణ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వివిధ విభాగాలను తనిఖీ చేస్తున్న ఆర్‌డిఒ అఖిల

విశిష్ట సేవకులకు సత్కారం

ప్రజాశక్తి - అల్లవరం

బోడసకురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రొక్కల విజయలక్ష్మి ఆధ్వర్యంలో తుసాను సమయంలో ప్రజలకు విశిష్ట సేవలు అందించిన వారిని శుక్రవారం సత్కరించారు. బోడసకుర్రు విఆర్‌ఒగా విధులు నిర్వహిస్తున్న చిట్టి బాబు, అల్లవరం ఎస్‌ఐ సంపత్ కుమార్‌ను వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ లక్ష్మి మాట్లాడుతూ తుపాను సమయంలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి గ్రామంలో ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా అంకితభావంతో వీరు విధులను నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు చింతం శ్రీను, ఓలేటి పరమేశ్వరరావు, ఐల నాగేశ్వరరావు, బొంతు పల్లంరాజు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముత్యాల బాబి, గ్రామ కమిటీ అధ్యక్షులు అరవ చంటి, రొక్కాల నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బి.ఆదిశంకరం, సచివాలయ, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు, కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



విశిష్ట సేవలు అందించిన ఎస్ఐ , విఆర్‌ఒలకు సత్కారం

'మన మిత్ర'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆలమూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన మిత్ర(వాట్సప్ గవర్నెన్స్) ను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఏడిద సత్య శ్రీ మెహర్ ప్రసాద్ అన్నారు. మండలంలోని పెదపల్లలో ఆయన ఆధ్వర్యంలో ప్రజల చేతిలో ప్రభుత్వం(మనమిత్ర)పై అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి వి.వేణి, నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు. **అయినవిల్లి**: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్ ను తప్పక వినియోగించుకోవాలని ఎంపిడిఒ జి.సరోవర్ అన్నారు. మండలంలోని మాగం గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశి సత్యనారాయణ, కార్యదర్శి పిఎస్‌డి.భవాని, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎంపిటిసి సభ్యురాలు

వేతనం కోసం ఎంపిటిసి సభ్యురాలి వినతి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలో ఎంపిటిసి సభ్యులకు జీతభత్యాలు 36 నెలల నుంచి రావడంలేదు. ఈ విషయమై శుక్రవారం అమలాపురం క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు నిర్వహించిన ప్రజాదర్బార్లో చిందాడగరువు ఎంపిటిసి సభ్యురాలు మోటూరి కనకదుర్గ దంపతులు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారం చేస్తానని ఎంపిటిసి సభ్యురాలికి హామీ ఇచ్చారు.

పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎంపిడిఒ ఎ.రాజు తెలిపారు. గుమ్మిలేరులో శుక్రవారం ఆయన పచ్చదనం, పరిశుభ్రత కోసం చెత్త సంపద కేంద్రం, గ్రామ చెరువుల పరిసరాలు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డస్ట్ బిన్లలో తడి, పొడి చెత్త వేరువేరుగా గ్రామస్తులు తప్పకుండా సేకరించి పారిశుద్య సిబ్బందికి అందజేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రాకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

- వాడపల్లి ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్‌రావు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి కార్తీక మాసం పర్వదినం పురస్కరించుకొని వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్‌రావు తెలిపారు. ఆయన శుక్రవారం 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకొని నేడు శనివారం స్వామివారిని దర్శించుకునేందుకు సుమారు లక్ష వరకు యాత్రికులు వస్తారని అంచనా వేశామన్నారు. దీపారాధన చేసే ప్రదేశంలో, ఆలయ అంతరాలయంలో, ఆలయ మాడవీధులలో, క్యూ లైన్లలో, యాత్రికులు రద్దీగా ఉండే ప్రదేశాలలో ఫైర్‌సేఫ్టీ పరికరాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అలాగే రూ.1కోటి 30లక్షలతో ఎస్ఎస్ పైపులతో క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాత్రికులు ప్రదక్షణలు చేసుకునే ఆలయం మాడవీధులలో శాశ్వతంగా ఉండేలా పెండల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా క్యూ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 190 మంది సెక్యూరిటీ గార్డుల, 250 మంది ఆలయ సిబ్బంది ఆలయ పరిసరాలన్నీ ఎప్పటికప్పుడు యాత్రికులకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తుంటారని అన్నారు. సిఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఇద్దరు ఎస్‌ఐలు, 30 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారని తెలిపారు. మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రదక్షణ చేసే వారికి, క్యూ లైన్‌లో ఉన్నవారికి ఎప్పటికప్పుడు వైద్య సదుపాయం అందుబాటులో ఉంచామన్నారు. స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారులతో పాటు ప్రయివేటు ఆసుపత్రుల డాక్టర్లు కూడా వైద్యం అందిస్తున్నారని తెలిపారు. యాత్రికుల సౌకర్యాలపై పర్యవేక్షిస్తున్నట్లు డిసి పేర్కొన్నారు. అలాగే ప్రసాద్ వితరణ, భారీ స్థాయిలో అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వకుళ మాత అన్నదాన భవనం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. యాత్రికులకు ఇబ్బం దులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో పనులు చేస్తున్నట్లు ఆలయ డిసి తెలిపారు.



నల్లం సూర్యచక్రధర్ రావు

ఆర్‌టిసి అధికారుల హామీతో రవికుమార్ దీక్ష విరమణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుపయోగంగా ఉన్న ఆర్ టిసి బస్టాండ్ ను పునరుద్ధరించి, ప్రయాణికులకు సకల సౌకర్యాలు కల్పించాలని మాలాహనాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమెల్లి రవి కుమార్ ఆమరణ దీక్షను ఆర్‌టిసి అధికారుల స్పష్టమైన హామీతో శుక్రవారం విరమించారు. శుక్రవారం కూడా అమలా పురంలో ఏరియా ఆసుపత్రిలో రవి కుమార్ దీక్ష కొనసాగిస్తుండగా ఆర్‌టిసి ప్రజారవాణా అధికారి రాఘవ కుమార్ స్పందించి ఫోన్ ద్వారా దీక్ష చేస్తున్న రవి కుమార్‌తో మాట్లాడారు. నవంబర్ 30వ తేదీలోపు ఆర్‌టిసి బస్టాండ్‌కు సకల సౌకర్యాలు కల్పించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీనిచ్చారు. హామీ మేరకు తాత్కాలికంగా దీక్షను విరమిస్తున్నానని రవికుమార్ తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దార సురేష్ నిమ్మరసం ఇచ్చి రవికుమార్ దీక్షను విరమింపజేశారు. రవికుమార్ మాట్లాడుతూ తన దీక్షకు అన్ని వేళలా అండగా ఉండి సహకరించిన ప్రజా,విద్యార్థి, మహిళా, కార్మిక సంఘాల నాయకులకు, వామ పక్ష నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఐదేళ్లలో రూ.2.60 కోట్లతో అభివృద్ధి

- గున్నేపల్లి అగ్రహారం సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు(రాము)

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గడచిన ఐదేళ్లలో గున్నేపల్లి అగ్రహారం గ్రామాన్ని సుమారు రూ.2.60 కోట్లతో అభివృద్ధి చేశానని గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రరావు (రాము) శుక్రవారం 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.23 లక్షల వ్యయంతో వాటర్ ట్యాంకు, రూ.8.5 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, రూ.21.80 లక్షల వ్యయంతో రైతు సేవా కేంద్రం భవనం, రూ.4 లక్షలతో అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ నిర్మాణం, రూ.22 లక్షల వ్యయంతో సచివాలయ భవనం, రూ.16 లక్షలతో రెండు డ్రైయినేజీలు, రూ.21లక్షలతో పల్లె పండు గలో రోడ్లు, రూ.16లక్షలతో బరియల్ గ్రౌండ్ నిర్మా ణం, రూ.6 లక్షలతో రెండు గ్రావెల్ రోడ్లు, రూ.15 లక్షల వ్యయంతో కుళాయిల పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చానని అన్నారు. ప్రస్తుతం ఎంపీ, ఎంఎల్‌ఎ నిధులు రూ.40 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మించామని అన్నారు. రాబోయే పుష్కరాలకు సంబంధించి పార్వతీ రామేశ్వర స్వామి, పట్టాభిరామ దేవస్థానాలకు రూ.30 లక్షల నిధులు మంజూరు చేయించానని అన్నారు. గ్రామంలో హెల్త్ సెంటర్ నిర్మాణానికి అమలాపురం ఎంఎల్‌ఎ అయితాబత్తుల ఆనందరావు సహకారంతో రూ.30 లక్షల బడ్జెట్ మంజూరు అయిందని అన్నారు. దాని నిర్మాణానికి స్థల పరిశీలన జరుగుతుందని తెలిపారు. ఇంకా వాటర్ ట్యాంకు, పశువుల ఆసుపత్రి, రూ.2 కోట్లతో 4 కిలోమీటర్ల బిటి రోడ్డు, డిజిటల్ లైబ్రరీ, సుమారు 200 వరకు కుళాయి ట్యాప్‌లు అవసరమని అన్నారు. ఇవన్నీ ఏర్పాటు చేయగలిగితే గ్రామం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందినట్టే అని సర్పంచ్ తెలిపారు.



పెద్దిరెడ్డి రాము

విజేతలకు క్రీడాదుస్తుల బహూకరణ

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని మోదుకూరు కు చెందిన జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్యాల బాలమురళీకృష్ణ విజేతలకు క్రీడా దుస్తులు శుక్రవారం బహూకరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా టెన్నికాయిట్ ప్రధాన కార్యదర్శి చింతా రవివర్మ మాట్లాడుతూ నవంబర్ 8, 9 తేదీలలో బాపట్ల జిల్లా చీరాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి టెన్నికాయిట్ పోటీలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించి వారికి మెరుగైన సదుపాయాలు ఏర్పాటు చేసిన అధ్యక్షులు ముత్యాల బాలమురళీకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా జట్టు చీరాల వెళుతుందన్నారు. విజేతలుగా నిలవాలని క్రీడాకారులకు రవివర్మ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడాకారుల అభ్యున్నతికి విశిష్ట సేవలు అందిస్తున్నందుకు బాల మురళీకృష్ణను సత్కరించారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంకే రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ బండారు

విద్యుత్ స్తంభాల మార్పు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కొత్తపేట

రహదారి విస్తరణ పనుల్లో భాగంగా చేపడుతున్న విద్యుత్ స్తంభాల మార్పు (లైన్ షిఫ్టింగ్) పనులను వేగంగా పూర్తిచేయాలని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అధికారులకు సూచించారు. వాడపాలెం- కొత్తపేట రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్తంభాల మార్పు పనులను శుక్రవారం బండారు, జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరగాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో లైన్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగ కుండా పనులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో పర్యటిస్తున్న డిప్యూటీ ఎంపిడిఒ శాస్త్రి

సంపూర్ణ పారిశుధ్య గ్రామాలే లక్ష్యం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రోడ్ల పక్కన ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపిడిఒ శాస్త్రి అన్నారు. శుక్రవారం అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్య క్రమంలో సర్పంచ్ కరాటం రత్నప్రసన్న ప్రవీణ్, కార్యదర్శి కె గణపతి, వీఆర్వో గంధం దొర బాబు, ఎల్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు సెంటర్‌లో వాహన తనిఖీలు

ప్రజాశక్తి - ఆలమూరు

కొత్తూరు సెంటర్లో వాహనాలను ఎస్‌ఐ జి.నరేష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎస్‌ఐ మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.

వాడవాడలా వందేమాతర గేయం



వందేమాతరం ఆలపిస్తున్న వివేకానంద స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - యంత్రాంగం

వందేమాతర గేయం 150 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతర గీతం అలపించే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వందేమాతర గేయాన్ని నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేటు పాఠ శాలల్లో వందేమాతర గేయాన్ని ఆలపించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రపురం: పట్టణంలో గల శ్రీ వివేకానంద స్కూల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్.శైలూషా ఆధ్వర్యంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాల ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్కూల్ విద్యార్థులు అందరి చేత వందేమాతర గీతం ఆలపించారు. కార్యక్రమానికి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయుడు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. హసన్ బాద గ్రామంలో జడ్‌పి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు సుందరి ఆధ్వర్యంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో వందేమాతరం గేయాన్ని ఆలపిం చారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ డి.అఖిల, ఆర్‌డిఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **మామిడికుదురు:** వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దీప్తి విద్యా సంస్థల అధినేత డివివి.సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు వందే మాతరం 150 సంఖ్యలో కూర్చొని ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయములో తహశీల్దార్ పి.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో వందేమా తరం గీత రచయిత బకిచంద్ర ఛటర్జీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు **కొత్తపేట:** వందేమాతరం గీతం రచించబడిన 150వ వార్షికోత్సవాన్ని గుర్తు చేసుకుంటూ వాడపాలెం పాఠశాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. కార్యక్రమానికి కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఎంఎల్‌ఎ విద్యార్థులతో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం**: మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం సామూహిక వందేమాతర గానం ఎంపిడిఒ బికెఎస్ఎస్.వెంకటరామన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి పివిఆర్‌కె.రాజు, ఎంఇఒపివి.ప్రసాదరావు, ఎపిఒ, సిహెచ్.విజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** వందేమాతరం గీతం రచించి 150 ఏళు పూర్తి కావడంతో మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపిడిఒ ఎ.రాజు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించారు. అలాగే ఈ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా వందేమాతరం గీతాన్ని వారంతా ఆలపించారు. కార్యక్రమంలో మండల రిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, ఎంఇఒ అప్పాజీ, ఇంచార్జ్ సబ్‌రిజిస్టర్ విశ్వప్రసాద్, ఎపిఒ అరుణ కుమారి, తదితరుల పాల్గొన్నారు. **అయినవిల్లి**: జాతీయ గీతం వందేమాతరం 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా అయినవిల్లి మండలంలోని మాగం జడ్‌పి హైస్కూల్లో వేడుకల నిర్వహించారు. కార్యక్రమం లో మండల అభివద్ధి అధికారి జి.సరోవర్, గ్రామ సర్పంచ్ కాశిసత్యనారాయణ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** మండలంలోని పలు పాఠశాలలు, కార్యాలయాల్లో పలువురు వక్తలు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. స్థానిక తహశీల్దార కార్యాలయం వద్ద తహశీల్దార్ శ్రీనివాస్, అంగర పిహెచ్‌సి వద్ద వైద్య ఆరోగ్య సిబ్బంది, వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అంగర రామకృష్ణ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం**: నగర పంచాయతీ పరిధిలో పలు చోట్ల వందేమాతరం గీతానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా పలువురు స్మరించుకున్నారు. దీనిలో భాగంగా ఉషాకిరణ్ ఐటిఐలో విద్యార్థులు నూట యాభై ఆకారంలో నిల్చున్నారు.




మామిడికుదురులో 'దీప్తి' విద్యార్థుల ప్రదర్శన



ఆలమూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద..

కార్టూ'నిజం'



కేన్సర్ నిర్మూలనపై అవగాహనా ర్యాలీలు



బండారులంక ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్ తదితరులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేన్సర్ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అమలాపురం రూరల్: కేన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా ఉండాలని బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత సూచించారు. శుక్రవారం బండారులంక పిహెచ్‌సి వద్ద నుంచి సర్పంచ్ ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహనా ర్యాలీని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ గౌతమి, డాక్టర్ అమృత, అన్నామణిలు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ ఈ మాజీ సభ్యులు చింత శంకర్ మూర్తి, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.వైద్య అధికారు లు డాక్టర్ కె.ఎన్.శ్రీనివాస్, డాక్టర్ వి. గౌతమి లు మాట్లాడుతూ కేన్సర్‌కు సంబంధించి పలు అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ బి.అప్పారావు, హెల్త్ అసిస్టెంట్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎస్ఎన్ఎం కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



అంబాజీపేట లో అవగాహనా ర్యాలీలో ఎంపిపి, వైద్య సిబ్బంది

ఆలమూరు: ఆరోగ్యకరమైన జీవన శైలితో కేన్సర్ మహమ్మారిని నిర్మూలించవ చ్చునని పెదపళ్ల, చొప్పెల్ల పిహెచ్‌సిల వైద్యాధికారులు డి.సాయికిశోర్, ఎన్.లక్ష్మీ స్నేహలత అన్నారు. జాతీయ కేన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని పిహెచ్‌సిలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ర్యాలీలు జరిగాయి. కార్యక్రమంలో సిహెచ్‌ఒ ఎంఎస్ఎన్.రెడ్డి, ఎంపిహెచ్ఇఒ కె.జ్యోతికుమార్, హెచ్‌సిఒలు ఎవివి.రాజా అక్కుల, బి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: అంగర పిహెచ్‌సి ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీ మణి, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



లూటుకుర్రు లో పిహెచ్‌సి సిబ్బంది అవగాహనా ర్యాలీ

మామిడికుదురు: జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకుని లూటుకుర్రు పిహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం పాశర్లపూడిలంక, లూటుకుర్రు గ్రామాలలో ఆయా పంచాయతీల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో వైద్యాధికారిణి కె.సత్యవతి, సర్పంచ్‌లు తెల్లగారెడ్డి సూర్యప్రకాశరావు, అడబాల తాతకాపు, హెల్త్‌అసిస్టెంట్ కొమ్ముల సూర్య నారాయణ, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



కపిలేశ్వరపురం మండలంలో అంగరలో అవగాహనా ర్యాలీ

నగర పంచాయతీలో న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కోర్టు ప్రాంగణం నందు శుక్రవారం జాతీయ న్యాయ సేవాధికార దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ న్యాయానికి పేద, ధనిక తేడా లేదని అందరూ సమానులేనని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయస్థానాలు కేవలం సేవలకే పరిమితం కాకుండా అవగాహన సదస్సుల ద్వారా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాయని వివరించారు. అనంతరం కోర్టు ప్రాంగణం నుండి బల్ల గేటు సెంటర్ వరకు జాతీయ రహదారి 216 పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ జడ్జి రామ దులారి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరావు, అడ్వకేట్లు టి.నాగరాజారావు, దాసరి సత్యనారాయణ, టి శాంతిసుధ, కెఆర్‌కె.రాజు, మట్టపర్తి వెంకటేశ్వరరావు, కెఎల్‌వి.ప్రసాద్, ఎండి ఆలీ హాసన్, తదితరులు పాల్గొన్నారు.



వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్లు

100 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అయినవిల్లి

వీరవల్లిపాలెం గ్రామంలో శుక్రవారం ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యశిబిరాన్ని గ్రామ సర్పంచ్ సలాది బుచ్చిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనుభవవైద్యులైన వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలందించారు. సుమారు వంద మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లు, మందులు ఉచితంగా అందించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అడపా వెంకట నాగభూషణం, ఉప సర్పంచ్ మేడిశెట్టి రాంబాబు, పంచాయతీ కార్యదర్శి కె.బులి వీరన్న, వైద్యసిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 162/2024

Between:
Chodisetti Durga Prasad ...*Plaintiff*
AND
Machiraju Subrahmanyam and Others ...*Defendants*

To:
D-1: Machiraju Subrahmanyam, S/o. Siva Seshayya, Hindu, aged about 55 years, Business, resident of D.No. 74-10-1, Prakash Nagar, Rajahmundry (RJCJ)

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్సు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 17-11-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 7-11-2025 — **కె.మల్లేశ్వరరావు**, అడ్వకేట్, రాజమండ్రి



యశస్విని సత్కరిస్తున్న దేశం శెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు

యశస్విని జాతీయ స్థాయిలోనూ రాణించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన యశస్విని జాతీయ స్థాయిలోనూ రాణించాలని జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఉప్పలగుప్తంకు చెందిన గాలిదేవర యశస్విని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున అండర్-19 వాలీబాల్ పోటీల్లో సత్తా చాటింది. జిల్లా స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో యశస్విని ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. చిత్తూరు జిల్లా పలమనేరు లో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని విజయం సాధించి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. ఈనెల 12 నుంచి 17 వరకు మధ్యప్రదేశ్ లోని గరుడవార లో జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో యశస్విని మన రాష్ట్రం తరపున పాల్గొంటుంది. ఈ సందర్భంగా శుక్రవారం యశస్విని చదువుతున్న పాఠశాలలో హెచ్ఎం జి.కనకదుర్గ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యశస్విని కి పౌర సత్కారం జరిగింది. విద్యార్థిని యశస్విని, ఆమె తండ్రి గాలిదేవర సురేష్‌లను డైరెక్టర్ లక్ష్మీనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, సొసైటీ అధ్యక్షులు చిక్కం ఉమేష్, నాయకులు దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. యశస్వినిని అభినందించిన వారిలో ఎస్ఎంసి చైర్మన్ వాలా సత్తిబాబు, నాయకులు మద్దింశెట్టి సీతారామస్వామి, ఆకుల సూర్యనారాయణ మూర్తి, చిక్కం సూర్య మోహన్, చిక్కం కాసు, మధుర నరసింహమూర్తి, చిక్కం భీముడు, మధుర ప్రతాప్, అరిగెల నరేష్, కడలి శ్రీను, మధుర శ్రీను, పీడీలు గొలకోటి ఫణీంద్ర కుమార్, డి.సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ పాఠశాల ప్రవేశ దినాన్ని విద్యార్థి దినోత్సవంగా ప్రకటించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

బాబా సాహెబ్ అంబేద్కర్ చిన్న వయసులో పాఠశాల ప్రవేశ దినాన్ని 'విద్యార్థి దినోత్సవం'గా ప్రకటించాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో శుక్రవారం రాజ్యాంగ పరిరక్షణ సమితి సభ్యుడు శరత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ బాల్యంలో పాఠశాల ప్రవేశం చేసిన నవంబర్ 7ను పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ బాల అంబేద్కర్1900 నవంబర్ 7న అంబేద్కర్ మహారాష్ట్రలోని సతారా జిల్లా ప్రతాప్ సింగ్ పాఠశాలలో విద్య అభ్యాసం ప్రారంభించిన రోజును విద్యార్థి దినోత్సవంగా ప్రకటించాలన్నారు. సమస్త విద్యార్థి లోకానికి ఆదర్శ దినమైన నవంబర్7 ను ప్రభుత్వం విద్యార్థి దినంగా అధికారికంగా ప్రకటించి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమ ంలో పి.సుధీర్, జాగతి కుమార్, టి.దుర్గ బాబు, జనిపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలివెలలో 'కోటి సంతకాల సేకరణ'

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట మండలం పలివెల గ్రామంలో వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ మరియు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్, జడ్‌పిటిసి గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ మార్గాని గంగాధర్ రావు, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, పల్లి దిలీప్‌కుమార్, బిల్లకుర్రు సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి, నేతల నాని, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మహిళా రక్షణ చట్టంపై అవగాహన

ప్రజాశక్తి - రామచంద్రపురం

మహిళా రక్షణ చట్టాలపైడిగ్రీ హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టెన్త్ క్లాస్ , డిగ్రీ మహిళా విద్యార్థులు కు న్యాయపరంగా ఏర్పాటైన పోక్సో చట్టం, మహిళా రక్షణ చట్టం పై విద్యార్థులు వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా విద్యార్థులు విరివిగా ఉపయోగిస్తున్న స్మార్ట్ ఫోన్ పై అవగాహన కల్పించినారు. పట్టణంలోని మహిళా హాస్టల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా న్యాయవాదులు, ప్రసంగించారు. కార్యక్రమంలో జమ్మలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: KAKINADA

E.P. 49 of 2024 in O.S. 62 of 2021

Between :
Seeram Appalaraju ...Decree Holder
and
1. Panthadi Apparao
2. Panthadi Durga ...Judgment Debtors

DHR వేయించిన వేలం ప్రకటన

పై నెంబరు అమలు గ్రంథములో JDR వద్ద నుండి DHR కు రావలసిన డిక్రీ బాకీకి గాను, JDR తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని వేలపు యిస్తిహార్లు షరతులకు లోబడి **ది. 24-11-2025 సం॥ తేదీన ఉదయం గం. 10-30 ని॥ల** లగాయతు పై కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడుకొనదలచినవారు వచ్చి సదరు వేలం పాట నందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై కోర్టు నజారత్ నందు గాని, DHR అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

Schedule: East Godavari District, Kakinada Sub-Registry, Kakinada Urban, Etimoga, **D.No.47-1-27, RCC Slabed House bearing Assessment No.1060071285** is **bounded by: East:** House of Adadhada Subbamma - 35.0"; **South:** House of Ankadi Kukkadu - 17.0"; **West:** Road - 35.0"; **North:** House of Pemmadi Sathamma - 17.0".

Within the above boundaries the house with all easementary rights.

DHr Value	:	**Rs. 10,00,000/-**
Amina Value	:	**Rs. 17,00,000/-**
JDr Value	:	**Not Given**

అద్దేపల్లి మురళీధర్, డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.07-11-2025 సెల్: 9849170270

మహారాజశ్రీ IVth అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం

I.A.No.32/2020 in O.S.No.478/2018

Md.Arifa Begum, W/o. Badushah, Muslim, Aged 44 years, Land Lady, R/o.D.No.29-21-4, Lakshmi varapu Peta, Rajahmahendravaram. **...Petitioner/Plaintiff**
And
Mattaparthi Sivayya and others **...Respondents/Defendants**
4). Velugubanti Haribabu, S/o.Late, Kondalarao, Hindu, aged 58 years, D.No.6-15/2, Pidimgoyya Post, Morampudi, Rajahmahendra varam **...4th Respondent**

పై నెంబరు దావాలో పిటిషనర్/వాది మిమ్ములను 4వ ప్రతివాదిగా చేర్చు నిమిత్తం శ్రీ కోర్టులో I.A.No.32/2020 నెంబరు గల పిటిషన్ పెట్టిఉన్నారు. దాని నిమిత్తం చాలాసార్లు కోర్టు నుండి సమన్లు మీకు పంపించుచున్నారు. మీరు అవి తీసుకొనక తప్పించుకొని కాలయాపన చేసిన కారణంగా పై కోర్టువారు పేపర్ పబ్లికేషన్ ద్వారా సబ్‌సిట్యూట్ సర్వీసు నిమిత్తం పై కేసులో హాజరు కావలసిందిగా కోర్టువారు ఆర్డరు వేసియున్నారు. కావున **ది.25-11-2025** సం॥రం తేది ఉదయం **10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

A.V.N.S.రామభద్రరావు
రాజమండ్రి అడ్వకేట్,రాజండ్రి
ది.07-11-2025 సెల్.9966681588

ఆదర్శ పంచాయతీగా బి.దొడ్డవరం

- రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు
- సర్పంచ్ చెల్లుబోయిన రామశివ సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - మామిడికుదురు



రామశివ సుబ్రహ్మణ్యం

బి.దొడ్డవరంలో గడచిన అయిదేళ్లలో కాలంలో వివిధ విభాగాలకు సంబంధించి నిధులు రూ. 4.81 కోట్లతో వాటర్ ట్యాంకులు, పైపులైన్లు, సిసి మరియు గ్రావెల్ రోడ్లు, ప్రభుత్వ భవనాలు నిర్మించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని సర్పంచ్ చెల్లుబోయిన రామశివ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రూ1.80 కోట్లతో వాటర్ ట్యాంక్, జలజీవన్ మిషన్ పైపులైన్లు, రూ.84 లక్షలతో సాయిబాబా గుడి నుంచి అప్పనపల్లి వరకూ సిసి రోడ్డు, గడపగడపకూ నిధులు రూ.20 లక్షలతో మూడు పేటల్లో మూడు సిసి రోడ్లు, పంచాయతీరాజ్ జనరల్ ఫండ్ రూ.3.80 లక్షలతో ఇందుపల్లి వారి పేటలో గ్రావెల్ రోడ్డు, రూ.3.80 లక్షలతో చింతపల్లి వారి పేటలో సిసి రోడ్డు, గత ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు సహకారంతో ప్రధాన ఆర్అండ్‌బి రోడ్డు రూ.90 లక్షలతో 17 అడుగుల వెడల్పుతో 500 మీటర్ల సిసి రోడ్డు, ప్రస్తుత ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సహకారంతో అదే రోడ్డులో రూ.కోటి వ్యయంతో 800 మీటర్ల సిసి రోడ్డు నిర్మించామన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.4 లక్షలతో ఆకుమర్తి వారిపేటలో సిసి రోడ్డు, రూ.25 లక్షలతో సచివాలయ భవనం, రూ.15 లక్షలతో వెల్నెస్ సెంటర్, ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సహకారంతో రూ.15 లక్షలతో మూడు రోడ్లు నిర్మించామని సర్పంచ్ తెలిపారు.

సొంత సొమ్ము రూ.4 లక్షలతో పలు అభివృద్ధి పనులు

రూ.రెండు లక్షల సొమ్ముతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, 120 కుటుంబాలకు వాటర్ టిన్నులు ఉచితంగా సరఫరా అప్పారి శ్రీరాములు ఇంటి నుండి ముత్యాలమ్మ గుడికి రూ.18 వేలతో గ్రావెల్, బొంతు వారి పాలెంలో రూ.18 వేలతో రోడ్డు మరమ్మతులు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి సిద్ధార్థనగర్‌కు రూ.70 వేలతో గ్రావెల్ రోడ్డు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి కుడుపూడి త్రిమూర్తులు ఇంటి వరకూ రూ.32 వేలు మరియు దాత రూ.30 వేలు సిసి రోడ్డు, సుబ్రహ్మణ్య స్వామి గుడి వద్ద రూ.60 వేలు మరియు కేతా శీను రూ.10 వేలతో 60 మీటర్ల సిసి రోడ్డు నిర్మించామని సర్పంచ్ తెలిపారు.

సుమారు రూ.12 కోట్ల ప్రతిపాదనలు

అప్పనపల్లి నుంచి ఆదుర్రు వరకు రివిట్ మెంట్,గ్రోయన్స్ రూ.70 కోట్ల ప్రాజెక్టులో భాగంగా బి.దొడ్డ వరంలో రివిట్మెంట్లకు, చింత పల్లి శీను ఇంటి నుంచి ఉత్తర బాడవ కరకట్ట వరకూ రూ.కోటితో సిసి రోడ్డు, రూ.ఐదు లక్షలతో ఎస్‌సి శ్మశా న వాటికకు గ్రావెల్ రోడ్డు, వినాయక గుడి వెనుక నుంచి అప్పనపల్లి సరిహద్దు వరకూ రోడ్డుకు రూ.పది లక్షలు, రాజ్యసభ ఎంపీ విజయేంద్ర ప్రసాద్ బొంతు వారి పేట నుంచి పేరూరు వారి సైట్ వరకు రూ.39 లక్షలతో సిసి రోడ్డు, తాడి వారి పేటలో పంచాయతీ స్థలంలో 60 వేల లీటర్ల వాటర్ ట్యాంకు రూ.30 లక్షలు, రైతు సేవా కేంద్రంకు రూ.30 లక్షలు శాంక్షన్ కాగా కోర్టు విభేదాలతో ఫౌండేషన్ దశలలో పనులు నిలిచి పోయాయి. ప్రతిపాదన వర్కుల పనులకు పూర్తి నిధులు మంజూరై పనులు పూర్తి అయితే బి.దొడ్డవరం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందనిబి.దొడ్డవరం సర్పంచ్ చెల్లుబోయిన రామశివ సుబ్రహ్మణ్యం తెలిపారు.

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P. No. 20/2025

Between:
పిల్లి కేదార వెంకట సత్యనారాయణమూర్తి **-పిటిషనర్**
మరియు
1) గుత్తుల సత్యనారాయణ
2) ఓలేటి మాత్రాజు **-రెస్పాండెంట్స్**

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పిటీషనర్, రెస్పాండెంట్స్‌పై పై నెంబరు I.P. No. 20/2025 ని దాఖలు చేసి 1వ రెస్పాండెంట్‌ని ఇన్సాల్వెంటుగా డిక్లేర్ చేయమని 1వ రెస్పాండెంట్, 2వ రెస్పాండెంట్ పేరున వ్రాసిన నామమాత్రపు క్రయ దస్తావేజు నెం. 3393/2023, Dt. 01-7-2023 ను చెల్లని దస్తావేజుగా పరిగణించమని మున్నగు పరిహారము కోరుతూ పై కోర్టు వారి ఎదుట పై నెంబరు కేసును దాఖలు చేసియున్నారు. సదరు కేసులో 'ఏ' షెడ్యూలు ఆస్తిగా కాట్రేనికోన గ్రామం తాలూకు రి.స. నెం. 621/1 లో య. 1-20సెంట్లు భూమి. ఈ కేసు నిమిత్తం ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట వాయిదా రోజు అనగా **ది. 10-11-2025వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెనన్నీ, అట్లు కాని యెడల శ్రీ కోర్టు వారు ఎవరికిన్ని ఏవిధమైన అభ్యంతరములు లేవని భావించి కేసును విచారిస్తామని యిందుమూలముగా తెలియజేయడమైనది.

కుచ్చర్లపాటి తాతంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
కుమారి మట్ట రమ్య
అడ్వకేట్స్, ముమ్మిడివరం
అమలాపురం సెల్: 9440041751
ది.03-10-2025 9440528135

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

ప్రజాశక్తి- పి.గన్నవరం



భారతమాత,గాంధీ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న వేసిన సిఐ, ఎస్ఐ

స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన పోరాటస్ఫూర్తిని సేవ చేసే క్రమంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కొనసాగించాలని పి.గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజు పిలిపిచ్చారు. వందేమాతరం గీతం150వ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా పి.గన్నవరం స్టేషన్ నందు సిఐ భీమరాజు, ఎస్ఐ బి.శివకృష్ణలు భారత మాత, గాంధీ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిబ్బందితో వందేమాతరం గీతాలాపన చేశారు. సిఐ మాట్లాడుతూ వందేమాతరం గీతంను బకిం చంద్ర ఛటర్జీ 1852 లో రచించగా,1875లో భారత దేశ జాతీయ గీతంగా గుర్తించబడిందన్నారు.

జిల్లా స్థాయి నైపుణ్యపోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాచర పిఎంశ్రీ ఉన్నత పాఠశాలల విద్యార్థినులు అమలాపురంలో జరిగిన జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో పాఠశాల విద్యార్థినులు తమ ప్రతిభ కనబరిచారు. నైపుణ్య పోటీల దుస్తుల ఎంబ్రాయిడరీ విభాగంలో పాల్గొన్న పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థినులు గంగుమళ్ళ దుర్గా మహాలక్ష్మి, సుంకర ఉమా సత్యవేణి, ఊహా గంగా సిరి సూర్య క్రాంతి, ధనలక్ష్మీ, రాజరాజేశ్వరీ తమ నైపుణ్యంతో తయారు చేసి ప్రదర్శించిన దుస్తులను డిఇఒ సలీం బాషా పరిశీలించి అభినందించారు. దుస్తుల ఎంబ్రాయిడరీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులకు జిసిడిఒ భీమారావు, ఎపిసి మమ్మీ, విసి రమేష్‌లు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ విద్యార్థినులు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి నైపుణ్య పోటీల్లో పాల్గొనున్నట్లు వృత్తి విద్యా శిక్షకురాలు లలిత తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులను ఎంఇఒ 2 విజయకుమార్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

గుర్తు తెలియని మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - అంబాజీపేట

వాకలగరువు పుష్కరాల రేవు వద్ద ఈనెల నాలుగున గుర్తు తెలియని పురుషుడు మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. బంధువులు ఎవరు రాకపోవడంతో శుక్రవారం నాగాబత్తుల సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ నాగాబత్తుల వెంకట సుబ్బారావు, పోలీసు సిబ్బంది సహాయంతో మున్సిపల్ కైలాస భూమిలో అంత్యక్రియలు నిర్వహించారు. అంబాజీపేట పోలీసులు అమలాపురం గవర్నమెంట్ హాస్పిటల్లో పంచనామా నిర్వహించి 72 గంటల అనంతరం బంధువులు ఎవరూ రాకపోవడంతో అనాథ శవంగా భావించి ట్రస్టు సహాయంతో అంత్యక్రియలు నిర్వహించారు.



నాగాబత్తుల సాహెబ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

ప్రకటన

ది కాకినాడ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ వారి సంజాయిషిపై తెలియచేయునది ఏమనగా, క్రింది షెడ్యూలులో ఉదహరించిన ఆస్థి ఇదివరలో శ్రీ తొర్లపాటి సోమరాజు గారి భార్య (1) శ్రీమతి తొర్లపాటి కుమారి మరియు శ్రీ కలవల తాతరావు గారి కుమార్తె (2) కలవల కరుణ గార్లుకు చెందిన ఆస్థి అయివున్నది. వారిరువురు రిజిస్టర్ క్రియ దస్తావేజు నెం.1431/2007 ది.17-04-2007 రీత్యా చొల్లంగి గ్రామ కాపురస్తులు శ్రీ వడ్డి సూర్యనారాయణ గారి కుమారుడు శ్రీ వడ్డి వెంకటరమణ గార్కి క్రియ పర్చియున్నారు. అలా దఖలు పడిన షెడ్యూలాస్తిని శ్రీ వడ్డి వెంకటరమణ గారు వారి ప్రథమ కుమార్తె మరియు శ్రీ దార్ల రొబర్ట్ కింగ్ గారి భార్యను అయిన శ్రీమతి దార స్వరూపరాణి గారిపై ప్రేమతో ప్రతిఫల రహితముగా రిజిస్టర్ సెటిల్‌మెంట్ దస్తావేజు నెం.5302/2025 ది.30-07-2025 రీత్యా షెడ్యూలాస్తిని ఆమెకు దఖలు పర్చియున్నారు. అప్పటినుండి శ్రీమతి దార స్వరూపరాణి షెడ్యూలాస్తిపై పూర్తి హక్కు భుక్తములు కలిగి చొల్లంగి గ్రామ పంచాయతి వారికి తనపేరున పన్నులు కట్టుచున్నారు. ఆమెకు ముందు శ్రీ వడ్డి వెంకటరమణ, అయనకు ముందు శ్రీమతి కలవల శాంతమ్మ గార్ల పేరున పంచాయతి వారు పన్నులు వసూలు చేసియున్నారు. ఈ విషయమై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములున్నను వారు తమ అభ్యంతరములను ఈ ప్రకటన తేది నుండి ఏడు '7' రోజులలోపున ఈ క్రింది చిరునామ దారునికి తెలియపర్చుకోవలెను. లేనిచో షెడ్యూలు ఆస్థి నిరభ్యంతర ఆస్థిగా పరిగణించి, కాకినాడ కొఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, కాకినాడ వారు షెడ్యూలాస్తి హామిపై తనఖా అప్పు మంజూరు చేయుదురని తెలియపర్చడమైనది.

షెడ్యూలాస్థి వివరములు:- పూర్వం తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు సబ్‌రిజిస్ట్రి, చొల్లంగి పంచాయతి చొల్లంగి గ్రామం, బ్లాక్ నెం.1, సర్వే నెం.36/2, పూర య.0.54 సెంట్లు లలో య.0.08 సెంట్లులలో 194.71 చ॥గలు స్థలము అందలి పాత డో.నెం. 1-142కు గాను కొత్త డో.నెం.1-193 గల పెంకుటిల్లు (23.75 × 24.25 = 575.93 చ॥అ॥లు ప్లింత్ ఏరియా)నకు కొలతలు హద్దులు వివరములు: **తూర్పు:** అ 35.0లు - రేలంగి దీప్తిగారి స్థలం. **పడమర:** అ 30.10లు - పంచాయతి రోడ్డు. **ఉత్తరం:** అ 55.6లు - 6 అడుగుల ఉమ్మడి దారి మార్గము అవతల వడ్డి శ్రీను, వడ్డి భైరవమూర్తి గార్ల స్థలములు. **దక్షిణం:** అ 51.0లు - కాశి మండమ్మ గారి స్థలం, ఇల్లు.

యస్.ఏజాజుద్దీన్, అడ్వకేట్
#20-4-27, మొహిద్దీన్ వీధి, కాకినాడ. Cell: 94401 09900

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

E.P.No.125/2019
O.S.No. 671/2015

Between:
కోనాల రామకృష్ణారెడ్డి ***...DHR***
AND
జక్కపు సత్యరాణి, W/o. శ్రీనివాసరావు, వయస్సు 39 సం॥లు, హిందువు D.No. 85-9-13/3, దుర్గగుడి వీధి వి.ఎల్. పురం, రాజమహేంద్రవరం ***...JDR***

పై నంబరు E.P. గ్రంథంలో యిస్తిహారు షెడ్యూలు దాఖలా JDR కి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని **ది. 24-11-2025వ తేదీన పైకోర్టు వారి ఎదుట శ్రీ కోర్టు వారిచే ఉదయం 10.30 ని॥లకు** వేలం వేయుబడును. ఆసక్తి గలవారు హాజరై పాడుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Rajanagaram Sub-Registry, Rajanagaram Mandal, Diwan Cheruvu Village and Panchayat limits, Palacharla Revenue village Zeroyiti dry land situated in R.S.No.914/1 out of full extent of Ac. 14-32 cents sub divi- sion RS No. 914/1A out of full extent of Ac 14-32 Cents Sub Divisioned RS No. 914/1A out of full extent of Ac 0.98 cents and RS No. 914/1B full extent of Ac 0.98 cents both in total Ac 1-96 cents which was divided into plots, out of which Plot No.3 consisting of 550 Sq. Yards on Eastern side of 183.33 Sq. Yards vacant site with in the following boundaries.

EAST: Layout Plot No.4, 55 feet. **SOUTH:** Land of others 33 feet. **WEST:** Remaining Land in this Plot 55 feet. **NORTH:** Layout 24 feet width of Road 30 feet.

DHR విలువ: రూ. 4,00,000/-
అమీనా విలువ : రూ. 5,50,000/-
మార్కెట్ విలువ రూ. 17,41,635/-
JDR విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

తాడిచర్ల శ్రీనివాసరావు
వి.సత్యమూర్తి
అడ్వకేట్స్, రాజమహేంద్రవరం
సెల్: 96520 11520

నేరాలు ఘోరాలు

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో ఓవర్ బ్రిడ్జ్ వద్ద శుక్రవారం ఉదయం ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకులు డివైడర్ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో చాగల్లు మండలం మార్కొండపాడుకు చెందిన నామనకోట సత్యం అక్కడికక్కడే మృతి చెందగా, అరిగళ్ళ సాయిదుర్గ, నాగిరెడ్డి మంగెస్కేర్ తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. యువకులు ముగ్గురు టైల్స్ పని నిమిత్తం వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని అనంతపల్లి శివారు వీరవల్లి టోల్ ప్లాజా వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్, సివిల్ సప్లై అధికారులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం రెండు బొలెరో వాహనాల్లో తరలిస్తున్న సుమారు 8 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారి మధుబాబు, సివిల్ సప్లై అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. రేషన్ బియ్యం ఏలూరు పరిసర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసి కాకినాడ పోర్టుకు తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారంతో వాహన తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో వ్యాను పై వరకు బియ్యం ప్రభుత్వ సంచులతో నింపి పైన ఒక లేయర్ పనికిరాని కొబ్బరికాయలతో రవాణా చేస్తుండగా గుర్తించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు.

భార్యపై కొడవలితో దాడి

ప్రజాశక్తి - గోపాలపురం

భార్యపై అనుమానం పెంచుకున్న భర్త మద్యం మత్తులో కొడవలితో భార్యపై దాడి చేసిన సంఘటన మండలంలోని దొండపూడి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..దొండపూడి మేదరపేటకి చెందిన కాసాని రామకృష్ణ తన భార్య సింధుజపై అనుమానం పెంచుకున్నాడు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి 1.00 సమయంలో మద్యం మత్తులో భార్యపై కొడవలితో దాడి చేశాడు. ఈ దాడిలో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో హత్యా ప్రయత్నం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కొవ్వూరు

కొవ్వూరు పట్టణానికి చెందిన దేశభత్తుల వెంకటేశ్వరరావు తనను చీటీల పేరుతో మోసగించినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సిఐ పి.విశ్వం తెలిపారు. అనంగపాల్ వారి వీధికి చెందిన గూటాల లీలాదేవి, వెంకట సత్యనారాయణ, యాగాటి బుజ్జి అనే ముగ్గురు తాము రిజిస్టర్ చీటీలను నడుపుతున్నట్లు నమ్మించి చిట్టీలు కట్టించుకున్నారని, 2023 జూన్ లో రూ.5 లక్షలు తన భార్య పేరుతో 2023 డిసెంబర్ నుంచి రూ.3 లక్షలు చిట్టి కట్టించుకున్నారన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చీటీలు పాడినప్పటికీ ఇంతవరకు సొమ్ము చెల్లించలేదని ఫిర్యాదు చేశారన్నారు. ఏ విధమైన రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా చీటీలు నడపడంతోపాటు, రూ. 8 లక్షలు కట్టించుకుని మోసం చేశారని ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు

రాజవరంలో సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని రాజవరం గ్రామంలో ఎక్సైజ్ సిఐ కె.కాత్యాయని శుక్రవారం తన సిబ్బందితో సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకొని అతను వద్దనుండి ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టులో హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు.

గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారు ఎన్‌టి.రాజపురం రోడ్డులో ఒక కారు స్వాధీనం చేసుకుని ముగ్గురిని గంజాయితో అదుపులోనికి తీసుకున్నట్టు ఎస్ఐ శివ నాగుబాబు తెలిపారు. వారి వద్ద 21.7 కేజీల గంజాయి, 3 మొబైల్ ఫోన్లు, రూ.2 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. వీరిపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్టు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. వారిని పెద్దాపురం కోర్టుకి రిమాండ్ నిమిత్తం తరలించినట్టు తెలిపారు.

కాల్వలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని ఉప్పలపాడుకు చెందిన యాడాల దుర్గాప్రసాద్(21) ఉప్పలపాడు గ్రామ శివారులో ఉన్న పోలవరం కాలువ వద్ద కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు కాల్వలో పడి మృతి చెందాడు. శుక్రవారం అతడి మృతదేహాన్ని గుర్తించి అతడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

ప్రేమ పేరుతో మోసం : వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

పెళ్లి చేసుకుంటానని ప్రేమ పేరుతో బాలికను మోసి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పిఠాపురం సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. అమీనాబాద్ గ్రామానికి చెందిన కొండ అంజిబాబు గత సంవత్సరం నుంచి బాలికను పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరక సంబంధం పెట్టుకున్నాడని, దీంతో ఆ బాలిక గర్భవతి కావడంతో మాత్రలు ఇచ్చి అబార్షన్ చేయించినట్టు తెలిపారు. పెళ్లి చేసుకోమని అడుగుతున్నా కొండబాబు నిరాకరించడంతో బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండబాబును అరెస్టు చేసిన కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

పెద్దాపురం : మండల పరిధిలో రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని తహశీల్దారు సిహెచ్.వెంకటలక్ష్మి విఆర్ఒలను ఆదేశించారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో విఆర్ఒలతో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.